పెద్దవంగర: ఎమ్మెల్సీ ఓటరు నమోదులో పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి

పీఆర్‌టీయూతోనే సమస్యల పరిష్కారం

రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి

పెద్దవంగర/నర్సింహులపేట, నవంబర్ 2: పీఆర్‌టీయూ పోరాటంతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం జరుగుతున్నాయని పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సీపీఎస్ రద్దు, ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధన, జీవో 317 బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యమన్నారు. 28 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ జిల్లా, రాష్ట్ర బాధ్యుడిగా సేవలందిస్తూ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను శాసనమండలిలో వినిపించేందుకు, అనేక సమస్యలను పరిష్కరించేందుకు మొదటి ప్రాధాన్యత ఓటుతో తనను గెలిపించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గంగిశెట్టి రమేశ్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్ కుమార్, రాష్ట్ర బాధ్యులు శివరాత్రి అంజయ్య, బిల్ల నరేందర్‌రెడ్డి, విద్యాసాగర్, యాకూబ్‌పాషా, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు రాజలింగం, ఉపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, సురేష్, శ్రీనివాసరావు, హైమ, సువర్ణ పాల్గొన్నారు.

నర్సింహులపేట మోడల్ స్కూల్, కేజీబీవీ, జిల్లా పరిషత్ పాఠశాలతోపాటు పెద్దనాగారం పాఠశాలలో టీచర్ ఎమ్మెల్సీ ఓటు నమోదుపై పీఆర్టీయూ మండల అధ్యక్షుడు ఎర్ర పూర్ణచందర్ అవగాహన కల్పించారు. ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ, ఎల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, నరేందర్, గౌస్, సుజాత పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

కేసముద్రం: ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తే గుర్తింపు లభిస్తుందని పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ అభ్యర్థి పింగళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని హరిహర గార్డెన్‌లో శనివారం కేసముద్రం విలేజీ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొత్త జగన్‌మోహన్‌రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. సతీష్‌రెడ్డి, గోపాల శ్రీధర్, బీరం జనార్ధన్‌రెడ్డి, యాకయ్య, వీరభద్రయ్య, నరేందర్, సురేష్‌నాయుడు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పెద్దవంగర, నవంబర్ 2: రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శనివారం తొర్రూరు పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు పంటను సొంత గ్రామాల్లోనే ఎలాంటి ఇబ్బందులేకుండా అమ్ముకునేందుకే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధికారులు త్వరగా ధాన్యాన్ని కొనుగోళ్లు పూర్తిచేయాలని సూచించారు. పీఏసీఎస్ చైర్మన్ హరిప్రసాద్, తహసీల్దార్ మహేందర్, ఏవో స్వామి, ఆయా శాఖల అధికారులు, నిరంజన్‌రెడ్డి, నెహ్రూనాయక్, సురేష్, మురళి, వెంకన్న పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

ADMISSIONS

★Regular/One Sitting Admissions DMPHA(M), DOM, DMIT, DOA, DDIALY, DANS, GNM, B.Sc Nursing, BPham, B.Sc Agri @ 8500903904, 9493903904, 9515137392.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED

jobs Apply Now!

★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

★Wanted Experienced Staff for Car/Bike Cleaning Services. Contact Immediately Mobile No.: 9347481888.
NTW-000

TO-LET

★Commercial Building 3 Floors + Penthouse for Rent, Beside Akshaya Hotel, Jangaon. Ph: 8099573388.
NT-98831

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

- రూ.2కోట్లతో పాఠశాల అభివృద్ధి
- ఎంపీ బలరాం నాయక్
- రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బలరాంనాయక్

కేసముద్రం, నవంబర్ 2: క్రీడల్లోనూ రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎంపీ పోరిక బలరాంనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం 68 రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ఐ బాస్కెట్‌బాల్ పోటీలను ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రూ.2కోట్లతో పాఠశాల అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఆటలు ఆడాలన్నారు. ప్రతి విద్యార్థికి ఏదైనా సాధించాలని, ఉన్నత శిఖరాలకు ఎదగాలనే లక్ష్యంతో ప్రయత్నిస్తే సాధిస్తారని ఎమ్మెల్సీ రవీందర్‌రావు అన్నారు. పది మందిలో ఒక్కరిగా కాకుండా ఒక ప్రత్యేకత కలిగి ఉండాలని సూచించారు. పట్టుదలతో ప్రయత్నించి విజయం సాధిస్తే పేదరికాన్ని రూపుమాపవచ్చన్నారు. అవకాశాలను అందిపుచ్చుకొని ఏకాగ్రతతో లక్ష్యాన్ని చేరుకోవాలని ఎమ్మెల్యే మురళీనాయక్ సూచించారు. చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తే ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉంటాయని, శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సెల్‌ఫోన్ వినియోగించొద్దన్నారు. మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజు, నరేందర్, కార్యదర్శి రావుల మురళి, సింగిల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, అంబటి మహేందర్‌రెడ్డి, గుగులోత్ దస్రూనాయక్, బండారు వెంకన్న ఉన్నారు. విద్యార్థినుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.

కురవి: ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

గూడూరు: క్రీడాకారులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

కురవి/గూడూరు, నవంబర్ 2: రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు కురవి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం బి.బాబు తెలిపారు. ఏటూరునాగారంలో గత నెల 29వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరిగిన అండర్-14, 17 జిల్లా స్థాయి పోటీల్లో కబడ్డీలో డి.నవ్య, బి.లావణ్య, బి.అశ్విని, ఆర్చరీలో వి.దివ్య, బి.స్వప్న, పరుగుపందెంలో డి.స్వప్న అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికైనట్లు వివరించారు. ఆయా విద్యార్థులను, పీడీలు సుశీల, అనిల్‌కుమార్‌ను అభినందించారు. హెచ్‌డబ్ల్యూవో సునీత, ఉపాధ్యాయ బృందం అమర్‌సింగ్, వెంకన్న, సీహెచ్.రవి, ధర్మ, శ్రీను, గోవర్ధన్, బాలరాజు పాల్గొన్నారు. గూడూరు బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోధ్యాయురాలు కే లలితకుమారి తెలిపారు. గత నెల 28, 29 తేదీల్లో ఏటూనాగారంలో జరిగిన వాలీబాల్ పోటీల్లో రష్మిత, కబడ్డీలో చైతన్య, షాట్‌పూట్‌లో హరిణి, రన్నింగ్‌లో రష్మిత అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 5 నుంచి 7వ రకు ఆదిలాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థినులను హెచ్ఎంతోపాటు పీడీ లక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య

వెంకన్న (ఫైల్)

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 2 : ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం జరిగింది. ఎస్సై దీపికారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రెడ్యాల గ్రామానికి చెందిన పిడుగు వెంకన్న(40) కుటుంబ అవసరాల కోసం రూ.1.5లక్షల వరకు అప్పు చేశాడు. అప్పు తీర్చే మార్గం లేక రెండు రోజుల క్రితం మనస్తాపం చెంది పురుగులమందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. మృతుడికి భార్య యాకమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గంజాయి కేసులో నిందితుడి రిమాండ్

వివరాలు వెల్లడిస్తున్న సీఐ, ఎస్సై

కేసముద్రం, నవంబర్ 2: పది కిలోల గంజాయి పట్టుకున్నట్లు మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, ఎస్సై మురళీధర్‌రాజ్ శనివారం వివరాలు వెల్లడించారు. ఒడిషా రాష్ట్రానికి చెందిన కిషంత్‌నాయక్ ఈనెల 1న నవజీవన్ రైలులో పది కిలోల గంజాయిని అహ్మదాబాద్‌కు తరలిస్తున్నాడు. రైలులో తనిఖీలు చేస్తున్నట్లు తెలుసుకొని మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌లో దిగి గుర్తుతెలియని వాహనంలో కేసముద్రం మండల కేంద్రానికి చేరుకున్నాడు. వరంగల్‌కు వెళ్లేందుకు ఉప్పరపల్లి రోడ్డులో బస్సు కోసం వేచి ఉన్నాడు. ఈ క్రమంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానం వచ్చి అతడిని అదుపులోకి తీసుకొని పరిశీలించగా రెండు బ్యాగుల్లో రూ.2.5లక్షల విలువైన పది కిలోల ఎండుగంజాయి ఉండగా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అతడిపై నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. గంజాయి పట్టుకున్న సీఐ సర్వయ్య, ఎస్సై మురళీధర్‌రాజ్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

గడ్డె వెంకటేశ్వర్లుకు ఘననివాళి

నివాళులు అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 2 : పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గడ్డె రవి సోదరుడు వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందారు. శనివారం దశదిన కర్మ ఉండగా మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. యాళ్ల మురళీధర్‌రెడ్డి, శివ, యాకన్న పాల్గొన్నారు.

పట్టపగలే ఇంట్లో చోరీ

డోర్నకల్, నవంబర్ 2: పట్టపగలే ఓ ఇంట్లో చోరీ జరిగింది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం.. ముల్కలపల్లికి చెందిన కల్లూరి అచ్చయ్య శనివారం ఇంటికి తాళం వేసి వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్లాడు. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఇంటి తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న రూ.25వేలు నగదు, 12 తులాలు వెండి పట్టీల్లు, ఆరు గ్రాములబంగారు ఉంగరాన్ని గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. వాటి విలువ రూ.50వేలు ఉంటుందని తెలిపారు. బాధితుడి కుమారుడు కల్లూరి గణేశ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఆటో బ్యాటరీలు చోరీ

డోర్నకల్, నవంబర్ 2: ఆటో బ్యాటరీలు చోరీకి గురైన ఘటన చిల్కోడులో శనివారం జరిగింది. ఎస్సై ఉమ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మార్గం అనిల్, గోరు లక్ష్మీనారాయణ ఇంటి వద్ద ఉన్న ఆటోలు బ్యాటరీలు అక్టోబర్ 30న గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. రెండు బ్యాటరీలు విలువ రూ.12వేలు ఉంటుందని తెలిపారు. అనిల్, లక్ష్మీనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అమరుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం

బయ్యారం, నవంబర్ 2: అమరుల స్ఫూర్తితో ముందుకుసాగుదామని న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ గౌని ఐలయ్య అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. అమరవీరుల వారోత్సవాల సందర్భంగా బాలాజీపేటలో ఎర్రమళ్ల ఎర్రన్న స్మారక స్తూపం వద్ద ఎర్రమళ్ల చిన్న వెంకన్న జెండా ఆవిష్కరించారు. తోకల వెంకన్న అధ్యక్షత వహించగా సంస్మరణ సభలో వారు మాట్లాడారు. రామచంద్రుల మురళి, గుడిబోయిన రమేశ్, సహదేవ్, ఎర్రమల్ల పెద్ద వెంకన్న, రమణయ్య, వెంకన్న, తిరుమలేశ్, వీరభద్రం, మంగమ్మ, రాజేశ్ పాల్గొన్నారు.

వీరభద్రస్వామి ఆలయంలో కార్తీక పూజలు

కురవి: ధ్వజస్తంభం వద్ద ఆకాశ దీపం

గూడూరు: పూజలు చేస్తున్న భక్తులు

కురవి, నవంబర్ 2: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో కార్తీక పూజలు ప్రారంభమయ్యాయి. సాయంత్రం ధ్వజస్తంభం వద్ద మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, పూజారులు ఆకాశ దీపాన్ని వెలిగించారు.

గూడూరు శివాలయంలో..

గూడూరు: శివాలయంలో కార్తీకపూజలు చేశారు. శనివారం నుంచి కార్తీకమాసం ప్రారంభం కావడంతో స్థానిక కాకతీయుల నాటి శివాలయంలో భక్తులు వందలాదిగా శివుడికి పూజలు చేశారు. ఉదయం 4గంటలకే సుప్రభాత సేవ ద్వారా భక్తులు పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ పూజారి సతీష్‌పాండే ఆధ్వర్యంలో భక్తులు స్వామివారికి పూజలు చేశారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ప్రతి రోజూ నిర్వహించనున్నట్లు తెలిపారు.

హాస్పిటళ్లలో ధరల బోర్డులను ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 2: జిల్లాలోని ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ ఆవరణలో ధరల బోర్డ్‌లను ఏర్పాటు చేయాలని మెటర్నల్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సారంగం అన్నారు. శనివారం పట్టణంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ క్లినికల్ ఉస్టాబ్లిస్‌మెంట్ యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రోగులకు అవసరమైన పరీక్షలు మాత్రమే చేయాలని, అనవసరమైన పరీక్షలు చేయొద్దన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయొద్దని, చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. హాస్పిటల్ రికార్డులు, స్కానింగ్ సెంటర్ల వసతులను పరిశీలించారు. వైద్యులు ప్రసాద్, కేవీ రాజు, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

కొత్త టీచర్లకు ట్రెజరీ ఐడీలు అందించాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 2 : రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఉపాధ్యాయులకు వెంటనే ట్రెజరీ ఐడీలు, ప్రాన్ నంబర్లు కేటాయించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రీనారాయణ అన్నారు. శనివారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో జిల్లా ఖజానా శాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో డీఎస్సీ ద్వారా 361 మంది ఉపాధ్యాయులు నూతనంగా నియామకమయ్యారని, వారికి వేతనాలు ఇచ్చేందుకు అవసరమైన ప్రాన్ నంబర్లు, ఎంప్లాయ్ ఐడీ నంబర్లు వెంటనే ఇవ్వాలని కోరారు. కళ్లెం వెంకటరెడ్డి, భూక్య రామోజీనాయక్, సుజాత, నాగరాజు, బాబురెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు ఆదర్శంగా నిలవాలి

తొర్రూరు, నవంబర్ 2: విద్యార్థులు ఆదర్శంగా నిలవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తండా ప్రభాకర్ అన్నారు. శనివారం మండలంలోని కంఠాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యాంటీ ర్యాగింగ్‌పై గోడపత్రికను ఆవిష్కరించి, అవగాహన కల్పించి మాట్లాడారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే మంచి అలవాట్లను అలవర్చుకుంటే ఉన్నత స్థాయిలో మంచి సత్ప్రవర్తనతో ఉంటారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధన్, అశోక్, సుధాకర్, రెహమాన్, నాగరాజు, నర్మదా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి సర్కార్ మాఫీ చేసింది.. 50శాతం రుణాలే..

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 2 : రేవంత్‌రెడ్డి సర్కార్ 50శాతం మంది రైతుల రుణాలనే మాఫీ చేసిందని న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోవర్ధన్, మండల వెంకన్న అన్నారు. శనివారం మండలంలోని కంబాలపల్లిలో అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అణగారిన వర్గాల కోసం సురేష్‌న్న, సైదులు నిరంతరం పోరాడి, ఈ ప్రాంతంలో భూస్వాముల నుంచి వందల ఎకరాలను నిరుపేదలకు పంచారని తెలిపారు. అధికారంలో ఉన్నవారు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిరుపేదలకు లబ్ధి చేసే పథకాలను అమలు చేయాలని కోరారు. హలవత్ లింగన్న, దేవేందర్, పాపయ్య, బిన్నమ్మ, మధు, లింగన్న, జబ్బర్, యాకయ్య, సత్యం పాల్గొన్నారు.

వర్గీకరణ పేరుతో దళితులను విడదీయొద్దు

మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్

స్వాగతం పలుకుతున్న మండల మాల మహానాడు ప్రతినిధులు

కురవి, నవంబర్ 2: దళితులను వర్గీకరణ పేరుతో విడదీయొద్దని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా, దళితుల ఐక్యత కోసం మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టిన మహాపాదయాత్ర శనివారం మండల కేంద్రానికి చేరింది. మండలంలోని అయ్యగారిపల్లిలో కురవి మండల మాల మహానాడు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కురవి గుడిసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఆగస్టు 1న ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని, సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ రాష్ట్రాల పరిధిలో చేసుకోవచ్చని ఇచ్చిన గైడ్‌లెన్సు అంబేద్కర్ ఆశయాలపై గొడ్డలి పెట్టులా ఉన్నాయన్నారు. ఈ రాష్ట్రంలో మాలల జనాభా తక్కువని ఒక అసంబద్ధ, అశాస్త్రీయమైన లెక్కలు చూపుతూ రాజకీయపార్టీలు, ప్రభుత్వాలను బ్లాక్‌మెయిల్ చేస్తూ ఒక వర్గం పనికట్టుకొని సమాజాన్ని తప్పుదారి పట్టిస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగంలో అంటరాని కులాలనన్నింటినీ కలిపి ఒకే సమూహంగా చూపుతూ సామాజిక వివక్ష కోణంలో ఆర్టికల్ 341లో అంబేద్కర్ రిజర్వేషన్లను పొందుపరిచారని తెలిపారు. నేడు ఆర్థిక కోణాన్ని చూపుతూ మనువాదులు దళితులను విభజించాలని చూడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. హైదరాబాద్‌లో డిసెంబర్ 1వ తేదీన జరిగే ముగింపు సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేశ్, కార్యదర్శి ఆశోద భాస్కర్, రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు బెజ్జం ఐలయ్య, రమేశ్, ప్రేమ్‌కుమార్, చదల యాకాంతం, వెంకటాద్రి, కలగూర నాగరాజు, కామిండ్ల వీరన్న, ఆనందం, ఉపేందర్, దబ్బెటి శంకర్, నారాయణ, బేతమల్ల సహదేవ్, శ్రీనివాస్, గండమాల రోశయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉద్యమ నాయకుడికి ఎమ్మెల్సీ పరామర్శ

శ్రీనివాస్‌ను పరామర్శిస్తున్న రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 2 : ఉద్యమ నాయకుడు తెలంగాణ శ్రీనివాస్ అనారోగ్యంతో పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో చికిత్సపొందున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు శనివారం హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళంపల్లి కన్న పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా

గంగారం, నవంబర్ 2: మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ 33కేవీ ఫీడర్ పరిధిలోని ఆదివారం లక్నేపల్లి నుంచి గంగారం 33కేవీ లైన్ ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సురేష్ తెలిపారు. ఫీడర్ మెయింటెనెన్స్ పనులు చేస్తున్నందున సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

కత్తితో దాడి కేసులో నిందితుడి అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న సీఐ రాజేశ్

డోర్నకల్, నవంబర్ 2: మండలంలోని దుబ్బతండాలో ఇటీవల కత్తితో దాడి ఘటనలో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో సీఐ భూక్యా రాజేశ్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ధరావత్ సురేశ్ పాత కక్షలను మనసులో పెట్టుకొని దీపావళి పండుగ రోజున గురువారం సాయంత్రం 3.30 గంటలకు వినోద్‌పై కత్తితో దాడి చేసి గాయపరిచాడు. దీంతో డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. వినోద్ ప్రస్తుతం ఖమ్మంలోని ప్రశాంతి హాస్పిటల్‌లో చికిత్సపొందుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎస్సై ఉమ, కానిస్టేబుల్ వీరన్న పాల్గొన్నారు.

అనాథ మహిళకు దహన సంస్కారాలు

కురవి, నవంబర్ 2: మండల కేంద్రానికి చెందిన అనాథ మహిళ మృతిచెందగా స్థానిక యువకులు శనివారం దహన సంస్కారాలు నిర్వహించారు. కొన్నేళ్ల క్రితం కురవికి వచ్చి రోడ్డు పక్కనే గుడిసెలో జీవిస్తుండగా స్థానికులు రమ అని పిలిచేవారు. కొద్దిరోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతిచెందింది. అనాథ కావడంతో ఇన్‌స్టాగ్రామ్ యువకులు గంగరబోయిన రఘు, కల్లెపు పవన్, సముద్రాల సంపత్, కల్యాణ్, శరత్, శ్రీకాంత్ ఈ విషయాన్ని గ్రామ కార్యదర్శి విజయలక్ష్మి, ఎస్సై గంధ్రాతి సతీష్‌కు తెలియజేశారు. జీపీ, పోలీస్ సిబ్బంది, యువకులు కలిసి జేసీబీతో దహన సంస్కారాలు నిర్వహించారు. ఏఎస్ఐ సదయ్య, దడిగల నర్సయ్య(బాబు) పాల్గొన్నారు.

నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి

డోర్నకల్, నవంబర్ 2: సీతారామ ప్రాజెక్ట్ నిర్వాసితులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని సీపీఎం మండల నాయకుడు బొమ్మన అశోక్ కోరారు. శనివారం డోర్నకల్ సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్సారెస్పీ కాల్వ తెగి పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని కోరారు. ఈనెల 16, 17 తేదీల్లో జరిగే సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. మున్సిపాలిటీలో తాగునీరు, డ్రెయినేజీ సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు పేర్కొన్నారు. సీపీఎం మండల కార్యదర్శి ఉప్పెనప